రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

పిబ్రవరి 10, 2014

# మోడీ ర్యాలీలు దేశ అభిమతాన్ని తెలుపుతున్నాయి

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

గత వారం చివరి రోజులలో శ్రీ నరేంద్ర మోడీకి, బీజెపీకి పనివత్తిడి పెరిగింది. శనివారం రోజు ఆయన ఇంఫాల్, గువాహతి, చెన్నై మహాసభలనుద్దేసించి ప్రసంగించారు. ఆదివారం రోజు చెన్నైలో ఒక విద్యా సంస్థ కార్యక్రమంలో పాల్గొని, ఆ తరువాత కొచ్చి తిరువనంతపురం లలో వివిధ సభల్లో పాల్గొన్నారు.

ఈ మహాసభల విశేషం ఏమిటంటే నరేంద్ర మోదీగారికి ప్రజల నుండి వస్తున్న కనీవినీ ఎరుగని ఆదరణ. ఇంఫాల్ లో జరిగిన సభను మణిపూరులో జరిగిన వాటిలో అతి పెద్ద రాజకీయ సభ అని అంటున్నారు. మణిపూరులో బీజేపికి పటిష్టమయిన సంస్థాగత రూపం లేదు. అయినప్పటికీ, మోడీగారు అంత జనాన్ని ఆకర్షించారంటే, అది ప్రజాభిమతాన్ని తెలుపుతున్నది. గువాహతి, చెన్నై, కేరళలో జరిగిన మహాసభల్లో కూడా ఆయన జనాన్ని విరివిగా ఆకర్షించారు. అతని ఇతర సభలకు ప్రజలు మతం, కులం తారతమ్యాలు లేకుండా వచ్చారు. బీజేపీకి తక్కువ ఆదరణ ఉన్న వర్గాల వారు వారి సభలకు ఆయనను సవినయంగా ఆహ్వానించారు. ఆయనకు వచ్చిన ప్రజాదరణ వెల్లువలా ఉవ్వొంగింది.

ఇప్పుడు కాంగ్రెస్ పై ప్రజల అవిశ్వాసం కొట్టొచ్చినట్టు కనబడుతున్నది. ప్రజలు కోర్కెలను తీర్చగలిగిన వారికోసం ఎదురుచూస్తున్నారు. నిరాశకు లోనయిన ప్రజలు ఆశతో మోడీగారి వైపు ఒక చిహ్నముగా చూస్తున్నారు? ప్రజలు ఒక గొప్ప, ఉత్తేజం ఇవ్వగలిగిన, నిరయాత్మక నాయకుడు కోసంచూస్తున్నారు. ప్రజా జీవనములో నిజాయితీని కోరుతున్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, దేశాభివృద్ధి ఆగిపోవడం వారిని తొలుస్తున్నాయి. అందువలన, సంప్రదాయముగా బీజెపీ బలంగా ఉన్న ఉత్తర, మధ్య, పశ్చిమ భారతంలో మోడీ

విరివిగా ప్రజాదరణను పొందడం అర్థంచేసుకోవచ్చు. మరి బీజేపీ బలంగాలేని ప్రదేశాల్లో ఇంత ప్రజాదరణ వస్తుంది అంటే దాని అర్థం ఏమిటి? ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాలు, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మోడీ మహాసభలకు కనీవినీ ఎరుగని రీతిలోరావడం, జన సందోహంతో నింపడం ఎలా జరుగుతున్నది? ఈ ధోరణి ఇంకా అదనముగా దేనినయినా సూచిస్తున్నదా?

నిజానికి అటువంటి జన సందోహం ఎక్కడినుండో వచ్చి పడదు. అది ఒక మనోభావాన్ని వెలువరుస్తున్నాయి. ఈ మనోభావం ఒకవైపు కోపంవాళ్ళను, మరోవైపు ఆశతోను ప్రభావితం అవుతున్నది. ఇప్పుడున్న స్తబ్ధతను ప్రజలు భరించలేకున్నారు. వారు మార్పును కోరుతున్నారు. మోడీ ఆ మార్పుకు, ఆ మార్పు తప్పక మంచికేనన్న ఆశకు చిహ్నంగా నిలిచారు. మోడీ సంతరించుకొన్న రాజకీయ బలంను వచ్చే ఎన్నికల్లో మోడీపై ప్రజాభిప్రాయ సేకరణగా మార్చాలి. ఆయన దానిని సాధించగలిగితే, ఈ మనోభావం సీట్లుగా మారుతుంది. సమాజములో  వివిధ వర్గాలనుండి వస్తున్న ఈ మద్దతు, బీజేపీకి ఆ రాష్ట్రాల్లో ఉన్న బలం కంటే ఎక్కువ. ఈ ప్రాంతాల్లో మేము సుముఖమైన ఆశ్చర్యానికి గురవుతామా?

★★★★★